ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H. 143

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212. 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా	పోస్టుద్వారా
	రు. పై.	
ఒక మాసానికి	4-80	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్ 4

"ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 – విజయవాడ – 2.

సంపుటి 14
సంచిక 140

విజయవాడ, నవంబర్ 22, 1973 గురువారం

4 పేజీలు
16 పైసలు

ఆంధ్రజ్యోతి
పవిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి.
★
వెల : 50 పైసలు

122784

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం చర్చకు లోకసభ సమ్మతి

మార్క్సిస్టు సభ్యుని ప్రతిపాదనకు సి.పి.ఐ. మినహా, 50 మందికి పైగా ప్రతిపక్ష సభ్యుల సమర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 21— 50 మందికి పైగా ప్రతిపక్షాల సభ్యుల మద్దతుతో ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని చర్చించడానికి నేడు లోకసభ అనుమతించింది.

ఈ తీర్మానాన్ని మార్క్సిస్టుపార్టీ సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి బసు పేరిట ప్రతిపాదించడం జరిగింది.

తీర్మానాన్ని చర్చకు తీసుకోవడానికి సభ వారి సమ్మతిని స్పీకర్ కోరినప్పుడు కమ్యూనిస్టు పార్టీ సీట్లు ఖాళీగావున్నాయి. తీర్మానాన్ని మిగతా మొత్తం ప్రతిపక్షం బలపరిచింది.

తీర్మానాన్ని వెనువెంటనే చర్చకుతీసుకోవచ్చునని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సూచించారు.

అంతకుముందు స్పీకర్, తనకు అవిశ్వాస తీర్మానాలకు సంబంధించి రెండు నోటీసులు అందినవని, ఒకటి జ్యోతిర్మయి బసుది, వేరొకటి శ్రీ సమర్‌గుహ ప్రతిపాదించినది అని చెప్పారు.

అప్పుడు స్పీకర్ శ్రీ బసు తీర్మానాన్ని తీసుకొనగా 50 మంది పైగా సభ్యులు ఆమోదించగా, సభ చర్చకు అనుమతించింది.

శ్రీ బసు తీర్మానంలో తీర్మాన ప్రతిపాదనకు పేర్కొన్న కారణాలు :

"ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక తప్పుడు విధానాలవల్ల ధరలు చుక్కలంటుతున్నవి. ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర సరకులు సప్లయి చేయడంలో ప్రభుత్వం విఫలమైనది. నిరుద్యోగం పెరిగిపోతున్నది. అవినీతి పెచ్చరిల్లిపోతున్నది. పార్టీ ప్రయోజనాల కోసం అధికార యంత్రాంగాన్ని, ముఖ్యంగా యు. పి: ఒరిస్సాలలో ఎన్నికల దృష్ట్యా యంత్రాంగాన్ని దుర్వినియోగపరుస్తున్నారు. "మీసా" తదితర ప్రివెంటివ్ చట్టాలను దుర్వినియోగపరుస్తున్నది" అని అందులో వుంది.

"ప్రధాని రాజీనామా ఇవ్వాలి"

తీర్మానం ప్రతిపాదకుడైన శ్రీ జ్యోతిర్మయి బసు తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, ప్రధాన మంత్రి రాజీనామా చేయాలని, కొత్తగా మరల ప్రజలనుంచి విశ్వాసం పొందాలని కోరారు.

1971 జనరల్ ఎన్నికల తరువాత ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడం ఇదే ప్రథమం. శ్రీ బసు 100 నిమిషాలపేపు ప్రసంగించారు.

ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శిస్తూ ఆయన, ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలుజరపడంలో విఫలమైనదని, అవజయానికి, అవినీతికి అరొక చిహ్నంగా మారినదని, అందువల్ల ప్రజల విశ్వాసాన్ని అది కోల్పోయిందని శ్రీ బసు అన్నారు.

ప్రధాన మంత్రిపైన, ఆమె అనుయాయులపైన శ్రీ బసు తీవ్రమైన ఆరోపణలు చేశారు. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగపరుస్తున్నారని ప్రధాన మంత్రిపై ఆరోపించడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి.

తీర్మానాన్ని మార్క్సిస్టుపార్టీ సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి బసు పేరిట ప్రతిపాదించడం జరిగింది.

తీర్మానాన్ని చర్చకు తీసుకోవడానికి సభ వారి సమ్మతిని స్పీకర్ కోరినప్పుడు కమ్యూనిస్టు పార్టీ సీట్లు ఖాళీగావున్నాయి. తీర్మానాన్ని మిగతా మొత్తం ప్రతిపక్షం బలపరిచింది.

తీర్మానాన్ని వెనువెంటనే చర్చకుతీసుకోవచ్చునని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సూచించారు.

అంతకుముందు స్పీకర్, తనకు అవిశ్వాస తీర్మానాలకు సంబంధించి రెండు నోటీసులు అందినవని, ఒకటి జ్యోతిర్మయి బసుది, వేరొకటి శ్రీ సమర్‌గుహ ప్రతిపాదించినది అని చెప్పారు.

అప్పుడు స్పీకర్ శ్రీ బసు తీర్మానాన్ని తీసుకొనగా 50 మంది పైగా సభ్యులు ఆమోదించగా, సభ చర్చకు అనుమతించింది.

శ్రీ బసు తీర్మానంలో తీర్మాన ప్రతిపాదనకు పేర్కొన్న కారణాలు :

"ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక తప్పుడు విధానాలవల్ల ధరలు చుక్కలంటుతున్నవి. ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర సరకులు సప్లయి చేయడంలో ప్రభుత్వం విఫలమైనది. నిరుద్యోగం పెరిగిపోతున్నది. అవినీతి పెచ్చరిల్లిపోతున్నది. పార్టీ ప్రయోజనాల కోసం అధికార యంత్రాంగాన్ని, ముఖ్యంగా యు. పి: ఒరిస్సాలలో ఎన్నికల దృష్ట్యా యంత్రాంగాన్ని దుర్వినియోగపరుస్తున్నారు. "మీసా" తదితర ప్రివెంటివ్ చట్టాలను దుర్వినియోగపరుస్తున్నది" అని అందులో వుంది.

"ప్రధాని రాజీనామా ఇవ్వాలి"

తీర్మానం ప్రతిపాదకుడైన శ్రీ జ్యోతిర్మయి బసు తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, ప్రధాన మంత్రి రాజీనామా చేయాలని, కొత్తగా మరల ప్రజలనుంచి విశ్వాసం పొందాలని కోరారు.

1971 జనరల్ ఎన్నికల తరువాత ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడం ఇదే ప్రథమం. శ్రీ బసు 100 నిమిషాలపేపు ప్రసంగించారు.

ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శిస్తూ ఆయన, ప్రజలకు యిచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలుజరపడంలో విఫలమైనదని, అవజయానికి, అవినీతికి అరొక చిహ్నంగా మారినదని, అందువల్ల ప్రజల విశ్వాసాన్ని అది కోల్పోయిందని శ్రీ బసు అన్నారు.

ప్రధాన మంత్రిపైన, ఆమె అనుయాయులపైన శ్రీ బసు తీవ్రమైన ఆరోపణలు చేశారు. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగపరుస్తున్నారని ప్రధాన మంత్రిపై ఆరోపించడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి.

రాబీ పంట తరువాతనే దిగుమతుల పరిశీలన

ఇప్పటికి 192 కోట్ల విలువగల ఆహార ధాన్యాలు వచ్చినట్టు రాజ్యసభలో ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 21— మరిన్ని ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోవలసిన అవసరం వుందుందా అన్న విషయం స్థూలంగా దేశంలో ఆహారపరిస్థితిపైన, బఫర్ ప్రొక్యూర్‌మెంటు, రాబీపంట దిగుబడిఅవకాశాలపైన ఆధారపడివుంటుందని వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ షిండే నేడు రాజ్యసభలో చెప్పారు.

దేశోత్పత్తులలో తరుగుదలను చాలమేరకు దిగుమతులు అదుకున్నవని మంత్రి అన్నారు.

గత డిసెంబర్‌నుంచి విదేశాలలో 48 లక్షల 60 వేల టన్నుల మేరకు కాంట్రాక్టు కుదుర్చుకోవడం జరిగిందని, ఇవిగాక 20 లక్షల టన్నులు యివ్వగలమని సోవియెట్ సూచించిందని ఆయన అన్నారు. వాణిజ్య స్థాయిలో జరిగిన కొనుగోళ్ళలో ఇంతవరకు రు. 192.31 కోట్ల విలువగల ఆహార ధాన్యాలు దిగుమతి అయినవని ఆయన అన్నారు.

అక్టోబర్ నెలాఖరువరకు 25,74,000 టన్నుల ధాన్యాలు దిగుమతి కాగా, ఇందులో 11,743 టన్నులు ఓడలలో ప్రయాణమధ్యంలో దెబ్బతిని పోయాయని అన్నారు.

రాబీ సీజన్‌లో గోధుమ ఎక్కువగా ఈ మూడు రాష్ట్రాలలోనే వుత్పత్తి అవుతుంది కాబట్టి, వాటికి ఎరువుల కేటాయింపులలో ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

ఎరువుల కేటాయింపులో వివక్ష లేదు

కేంద్రం నిల్వలనుంచి ఎరువుల మంజూరుచేయడంలో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లకు ఎక్కువ కోటాలు ఇవ్వడంజరిగినదని, ఇది "రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా" జరిగినదన్న ఆరోపణను మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు లోకసభలో ఖండించారు.

వ్యాయామంతో రాటుతేలిన వ్యక్తి

న్యూఢిల్లీ, నవంబరు 21— తన చిన్నప్పుడు తాను ఎల్లప్పుడు హుషారుగా ఉత్సాహభరితంగా వుండేదానినని, అనారోగ్యం అన్నదు లేనిదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు వివరించారు.

తాను ఇప్పుడు ఇంతపటుత్వంగా వుండడానికి, ఎట్టి అయాసం లేకుండా రోజుకు 16 నుంచి 20 గంటలు పనిచేయడానికి ఇదేకారణమని ఆమె అన్నారు

ఇక్కడ కొత్తగా నిర్మించిన స్టేడియంకు ప్రారంభోత్సవంచేస్తూ విద్యార్థిగా వున్న రోజులలో శారీరక వ్యాయామం చేసేదానినని, తమ పాఠశాలలో క్రీడలకు, చదువుతో సమానంగా ప్రాధాన్యమిచ్చే వారని ఆమె చెప్పారు.

కొందరు రచయితలు పేర్కొన్నట్టుగా చిన్నప్పుడు తాను బలహీనంగా వుండేదాననుకానని, సన్నగా వున్నప్పటికి ఉత్సాహంగా వుండేదానినని ఆమె అన్నారు.

ధరల పెరుగుదలకు, నిత్యావసర వస్తువుల సప్లయిలో ప్రభుత్వం వైఫల్యానికి నిరసన

లోకంతీరు

"మంచి నీటితో నడిచే కార్లు వస్తున్నాయట!"

"అప్పుడు పెట్రోలు బంకుల్లాగా, నీటి బంకులు పెడతారు. మనం కూడా లీటరో, అరలీటరో శుభ్రంగా డబ్బులు పారేసి పోయించుకోవచ్చు!"

బుణాల మంజూరులో అధికారుల అవినీతి

రైతులనుంచి వచ్చిన ఫిర్యాదుల పరిశీలనకు కేంద్ర బృందం నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 21 — రైతులకు బుణాలు మంజూరు చేయడానికి బ్యాంకులలో అవినీతిపరులైన కొందరు అధికారులు లంచాలు పుచ్చుకుంటున్నట్టు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం కో-ఆపరేటివ్ బ్యాంకుల ప్రతినిధులతో ఒక బృందాన్ని నియమించింది.

ఈ విషయాన్ని వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ షిండే నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడించారు.

సహకార బ్యాంకుల అధికారులు అక్రమ చర్యలకు పాల్పడినట్టు పెక్కు ఫిర్యాదులు తన మంత్రిత్వ శాఖకు అందినవని శ్రీ షిండే చెప్పారు.

రైతులకు కమర్షియల్ బ్యాంకులనుంచి, కో ఆపరేటివ్ బ్యాంకులనుంచి తగిన పరపతి లభించడం లేదని, ఫలితంగా వడ్డీ వ్యాపారులు రైతాంగాన్ని దోచుకుంటున్నారని పెక్కుమంది సభ్యులు ఫిర్యాదులు చేశారు.

సహకార సంస్థల చట్టాన్ని సవరించే సమస్య గురించి కేంద్రం రాష్ట్రాల సహకారశాఖ మంత్రులతో చర్చించవున్నట్టు శ్రీ షిండే తెలిపారు.

రైతులకు నిర్ణయించిన బుణపరిమితుల అమలు గురించి ఆందనవేసేందుకు, సభ్యులు సిద్ధంగావుంటే, ప్రభుత్వంకూడా సిద్ధంగానేవున్నదని మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ అన్నారు.

ఎరువుల కొరత

దేశంలో ఎరువుల ఉత్పత్తి చాలినంతగా సాగనందున, ఈ ఏడాది కూడా ఎరువుల సప్లయి తక్కువగానే వుండగలదని సహాయ మంత్రి శ్రీ షిండే నేడు రాజ్యసభలో తెలిపారు.

ఎనిమిది లక్షల టన్నుల ఎరువులను దిగుమతి చేసుకునేందుకు కంట్రాక్టులు కుదుర్చుకొనడం జరిగిందని, అయితే ప్రపంచ వ్యాప్తంగా ఈ కొరత వున్నందున మనకు రావలసిన దిగుమతులలో కొంత కోతపడగలదని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

కేవలం ధనార్జనకోసం నిర్మించిన ఫిల్మ్‌లను ప్రదర్శించే ప్రస్తుత అనారోగ్యకర ధోరణి కొనసాగిన పక్షంలో థియేటర్లను ప్రభుత్వం స్వాధీనంచేసుకొనగలదని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ హెచ్చరించినట్టు బెంగుళూరు వార్త.

15 విమాన సర్వీసుల రద్దు

ఉద్యోగుల ఆందోళన కారణంగా

న్యూఢిల్లీ, నవంబరు 21—సాంకేతిక సిబ్బంది ఆందోళన కారణంగా ఇండియన్ ఎయిర్ లైన్స్ విమాన సర్వీసులలో ఏర్పడిన అవరోధం కొనసాగుతున్నది.

ఆందోళన ప్రారంభమైన తరువాత నేడు వరవ రోజున 15 విమానాల రాకపోకలను రద్దుచేశారు.

మిగిలిన విమానాల రాకపోకలలో 30 నిమిషాలనుంచి 45 నిమిషాలవరకు డాప్యం జరుగుతున్నది.

ఇది ఇలావుండగా కొత్త విధి విధానాలను ప్రవేశపెట్టడంలో యాజమాన్యం నిర్ణయం మార్చుకొనబోదని ఇండియన్ ఎయిర్ లైన్స్ చెయిర్మన్ పి. సి. లాల్ చెప్పారు.

అయితే, కొత్త పద్ధతిలో ఉద్యోగులను ఇబ్బంది కలిగించే అంశం వుంటే మార్చుకు సిద్ధమేనని ఆయన చెప్పారు.

ఢిల్లీలో పోలీసు కాల్పులు

విద్యార్థుల ప్రదర్శన సందర్భంలో

న్యూఢిల్లీ, నవంబర్ 21—భారత రాజధాని నగరం శివారు ప్రాంతమైన షాదరాలోని ఒక కాలేజికి చెందిన కొన్ని వందల మంది విద్యార్థులు నేడు పోలీసులతో సంఘర్షణకు దిగి, ఢిల్లీ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సుకు నిప్పు పెట్టగా, వారినిచెదరగొట్టడానికి పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు.

విద్యార్థులు పెక్కు బస్సుల మీద రాళ్ళ వర్షం కురిపించారు. స్థానిక హిందీ దినపత్రిక కార్యాలయం వెలుపల నిన్న విద్యార్థుల ప్రదర్శన జరిపినప్పుడు ఏడుగురిని అరెస్టుచేసినందుకు నిరసనగా వారు నేడు ప్రదర్శనలు జరిపారు.

విద్యార్థి సమూహాన్ని అదుపులో పెట్టడానికి బాష్పవాయు ప్రయోగం విఫలమైనప్పుడు కాల్పులు జరపవలసి వచ్చినట్టు పోలీసులు తెలియజేశారు.

పోలీసులు కాలేజి భవనంలో ప్రవేశించి, విద్యార్థులను విపరీతంగా కొట్టగా, కొందరు గాయపడ్డారని స్టూడెంట్స్ యూనియన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

తమ యూనియన్ కార్యకలాపాలనుగురించి దిన పత్రిక ప్రకటించిన వార్త పట్ల నిరసనగా నిన్న విద్యార్థులు ప్రదర్శన జరిపారు.

నవంబర్ రెండవ తేదిన జరిగిన కాలేజి అధ్యాపకుల సమావేశంలో యాకింగ్ ప్రిన్సిపాల్, స్టూడెంట్స్ యూనియన్ ప్రోత్సాహంతో ఇద్దరు అధ్యాపకులపై కొందరు విద్యార్థుల దౌర్జన్యం జరిపినట్టు ఈ పత్రిక ప్రకటించింది

పి టి ఐ. విలేకరి ఇలా తెల్పుతున్నాడు:

షాదరాలో దాదాపు వెయ్యిమంది విద్యార్థులు నేటి ఉదయం దౌరన్యోద్యోగులను దిగి నిప్పుపు పోలీసులు కాల్పులు జరిపారు.

షాదరా పోలీసు స్టేషన్ వెలుపల ప్రదర్శన జరుపుతున్న విద్యార్థులు కోపోద్రిక్తులై దౌర్జన్య చర్యలకు దిగి, పోలీసు స్టేషన్‌పై ముట్టడి జరిపినట్టు ఢిల్లీ పోలీసు అధికారి చెప్పారు.

పోలీసు కాల్పులలో ఒక విద్యార్థి గాయపడినట్టు తెలుస్తున్నది.

విశాఖ రేవు కార్మికుల సమ్మె విరమణ

విశాఖపట్టణం, నవంబర్ 21— నేడు కొత్తగా ఒక ఒప్పందం కుదిరిన ఫలితంగా విశాఖ పోర్టుకు చెందిన డాక్ లేబర్ బోర్డు కార్మికులు రేపటినుంచి ప్రారంభించదలచుకున్న సమ్మెను విరమించుకున్నారు.

ఈ ఒప్పందం ప్రకారం కార్మికులకు 1972-73 సంవత్సరానికి 12½ శాతం బోనసు లభిస్తుంది. లొగడ లభించిన 8¼ శాతం బోనసుకు అదనంగా ఇది లభిస్తుంది.

ఎరువులకు కటకట

విదేశాలనుంచి దిగుమతులకై ఏర్పాట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 21— దేశంలో ఎరువుల కొరత ఏర్పడిందని, చేతివసరాల కంటె ఇప్పటికే సప్లయిలు 30 శాతం తక్కువగా వున్నవని, దేశోత్పత్తులను పెంచడానికి పరకాలలోపాటు ఎరువులను విదేశాలనుంచి దిగుమతి చేసుకునేందుకు దీర్ఘకాలికమైన కంట్రాక్టులు కుదుర్చుకోవాలని కూడా ప్రభుత్వం నిర్ణయించిందని నేడు పార్లమెంటుకు తెలిపారు.

దేశంలో ఎరువుల ఉత్పత్తి చాలినంతగా లేదని, ప్రపంచం మార్కెట్‌లో కూడా ఎరువులకు కొరత ఏర్పడినదని, నౌకలను కూడా రద్దీ యెక్కువయినదని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ లోకసభలోను, సహాయ మంత్రి శ్రీ షిండే రాజ్యసభలోను చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, పంజాబ్, తదితర కొన్ని ప్రాంతాలలో ఎరువుల కొరత గురించి ఉభయ సభలలోను సావధాన తీర్మానాలను సభ్యులు ప్రవేశపెట్టగా, మంత్రులు పై విధంగా ప్రకటించారు.

ఎరువుల ధర పెరుగుదల

యూరియా టన్ను 91 రూపాయలు, అమ్మోనియం సల్ఫేట్ టన్ను రు. 41 ధరను ప్రభుత్వం పెంచినట్టు వారు తెలిపారు.

పొటాషియం అమ్మోనియం, సైట్రేట్ టన్ను రు. 51 లకు పెరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో కొరత

ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల కొరత గురించి శ్రీ ఆర్లమూడి చంద్రమౌళి ప్రస్తావించారు. దానికి మంత్రి శ్రీ షిండే జవాబిస్తూ, ఎరువుల కేటాయింపులలో 54 శాతం ఆంధ్రప్రదేశ్‌కే కేంద్రం సప్లయి చేసిందని అన్నారు.

హరిజన గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక పథకం

ఐదవ ప్రణాళికాకాలంలో తలపెట్టినట్టు రాజ్యసభలో శ్రీ ఆర్. ఎన్. మీర్దా వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 21 — హరిజన గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పర్చడానికి అయిదవ ప్రణాళికా కాలంలో "ప్రణాళికలో ప్రణాళిక"ను రూపొందించడం ద్వారా సూతన వ్యూహాన్ని రూపొందించడం జరుగుతుందని హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ రామ్ నివాస్ మీర్దా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

వెనుకబడిన కులాలు, తెగల కమిషనర్ సమర్పించిన నివేదికపై రెండు రోజుల పాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ అలా అన్నారు.

హరిజన, గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇతోధికంగా అమలుపర్చడంద్వారా ఈ లక్ష్యం సాధించడం జరుగుతుందని, అభివృద్ధి ఎ ప్రాంతంలో సాధించాలో స్పష్టంగా నిర్ణయించడంద్వారా కూడా పథకం అమలు జరుగుతుందని అన్నారు.

ఈ లక్ష్యం సాధించడానికి అవసరమైన యంత్రాంగాన్ని కూడా ప్రణాళికలో చేర్చేటట్టు చూడవలసిందని హోంశాఖ ప్రణాళికా సంఘాన్ని కోరినట్టు చెప్పారు.

ఇదే వ్యూహం రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికలలో కూడా ప్రతిబింబించవలదని అన్నారు.

షెడ్యూల్డ్ కులాలు, తెగలకు ప్రాముఖ్యమివ్వడానికి తగినట్టుగా హరిజన గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పథకాలను వర్తింపజేయడానికి తగిన యోగ్యత ఉన్నదని శ్రీ మీర్దా అన్నారు.

పోలీసు రిజర్వేషన్ గురించి ప్రస్తావిస్తూ ఈ పద్ధతి కొంతకాలం కొనసాగవలసిన అవసరం వుందని స్పష్టం చేశారు.

'ఉస్మానియా' కాలేజీల విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, నవంబరు 21 — ఉస్మానియా ఇంజనీరింగ్ కాలేజి ఆవరణలో పోలీసులు విడిసి వుండడంవల్ల నేడు ఆ కాలేజి విద్యార్థులు ప్రదర్శనలు జరిపి ఇట్టి సమావేశం యూనివర్సిటీ కాంపస్‌లోని అన్ని కాలేజిల విద్యార్థులు నేడు తరగతులకు గైర్ హాజరైనారు.

ఇంజనీరింగ్ కాలేజీలో వుంచిన పోలీసు బలగాలను వెంటనే తొలగించి కాలేజీని శుక్రవారంనాడైనా తెరవాలని కోరుతూ విద్యార్థులు ఒక ప్రకటన చేశారు.

గత సోమవారం నాడు ఎర్పాటైన వి. ఇ. కోర్సు ఆఫరు సెంపస్‌లోనికి సంబంధించిన ప్రథమ సెమిస్టర్ పరీక్ష పండర్యంగా కొన్ని సంఘటనలు జరగడం దృష్ట్యా ఇంజనీరింగ్ కాలేజిని నిరవధికంగా మూసివేయడానికి యూనివర్సిటీ అధికారులు గత రాత్రి నిర్ణయించారు.

శ్రీ సరిన్ ఢిల్లీ పయనం

హైదరాబాద్, నవంబర్ 21— రాష్ట్ర గవర్నర్ సరోజినీదేవి ఇక్కడినుంచి ఢిల్లీకి వెళ్ళి 26 వ తేదీ ఉదయం తిరిగి వస్తారు.

మా తండ్రిగారు
శ్రీ పాలడుగు మాధవరావుగారు

జననం : 5-4-1919. మరణం : 18-11-1973.
పి. 18-11-1973 ఆదివారం రోజున స్వర్గస్థులైనారు. పెదకర్మ పి. 27-11-1973 మంగళవారం చిన ఓగిరాలలో మా స్వగృహమందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.
పాలడుగు వెంకటేశ్వరబాబు,
పాలడుగు శివరామకృష్ణ.

వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్తమా, నరముల బలహీనత నిపుణులు
మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్.వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తాడేపల్లి, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవాయిహం, ఆస్తమా, దగ్గు, రొమ్ముకాసం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు వుచ్చుకొనండి.
సంప్రదించే వేళలు : ఉ॥ 8 నుండి 12. సా॥ 2 నుండి 4 వరకు.
సంప్రదింపునకు ఫీజు రు. 3-00.

22	తాడేపల్లిగూడెం-శాంతినివాస్ హోటల్, రైల్వేస్టేషన్ ఎదురుగా
23	విజయవాడ-మోడరన్ కేఫ్, సామరంగం చౌక్.
24	గుంటూరు-ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్.
25	నరసాపుపేట-శ్రీనివాస లాడ్జి, తాలూకా ఆఫీసు వద్ద.
26	ఒంగోలు-హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు-శ్రీ కోమల లాడ్జి, జె. డి. వీధి.
28	తిరుపతి-హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ వద్ద.
29	చిత్తూరు-ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హై రోడ్.

Karthikeya Vaidyasalai,
PALAINI P. O. Tamil Nadu.

విద్యుత్ ఉద్యోగుల ప్రదర్శన

హైదరాబాద్, నవంబర్ 21 — ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు నేడు తమ కోర్కెలకు మద్దతుగా "విద్యుత్ సౌధ" ఎదుట ప్రదర్శనలు జరిపారు

1969 ఏప్రిల్‌నుంచి కేంద్ర వేతన సంఘం సిఫార్సులను అమలు చేయాలని, విద్యుచ్ఛక్తి బోర్డులో పనిచేస్తున్న సివిల్ జూనియర్ ఇంజనీర్లను, సూపర్‌వైజర్లను బోర్డు సర్వీసులోకి తీసుకోవాలని వారు కోరుకున్నారు.

విజయవాడలో

విజయవాడ, నవంబర్ 21— విజయవాడ పట్టణంలోని విద్యుత్ బోర్డు సిబ్బంది నేడు తమ సర్కిల్ ఆఫీసు ఎదుట తమ కోర్కెలకు మద్దతుగా ధర్నా జరిపారు.

వేతన నిర్ణయక సంఘం సిఫారసులను అమలుచేయాలని, బిల్లు కలెక్టర్లను, గుమాస్తాలుగా నియమించాలని, తాత్కాలిక ఉద్యోగులను ఖాయపరచాలని, నెలెక్షన్ గ్రేడు పోస్టులు భర్తీ చేయాలని వీరు కోరుతున్నారు.

1974 సెప్టెంబరులో పి.యు.సి. పరీక్షలు

వాల్తేరు, నవంబర్ 21— 1972 మార్చి నెలలో జరిగిన పి. యు. సి పరీక్షలలో తప్పినవారి సౌకర్యార్థం 1974 సెప్టెంబరులో పరీక్షలు నిర్వహించనున్నట్టు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ పరీక్షలకు రెగ్యులేషన్స్, సిలబస్, పాఠ్యపుస్తకాలు, 1970 ఏప్రిల్‌నెలలో నిర్వహించిన పరీక్షలకు నిర్దేశించినవే వుంటాయని కూడా ఆయన తెలిపారు.

కృతజ్ఞత!
మా చిత్రం:
'దేవుడు చేసిన మనుషులు'
శతదినోత్సవ వేడుకలకు తెలుగు నేల నాలుగు మూలల నుంచీ హాజరయి జయప్రదం గావించిన అసంఖ్యాకులకు, ప్రదర్శన శాలల అధిపతులకూ, పంపిణీదార్లకూ, పరిశ్రమలోని పెద్దలకూ, పత్రికా ప్రతినిధులకూ—ఈ ఉత్సవానికి స్వయంగా హాజరుకాలేక గ్రీటింగ్స్‌ద్వారానూ, టెలిగ్రాములద్వారానూ శుభాకాంక్ష లందచేసిన శ్రేయోభిలాషులకు, అభిమానులకు, అప్పటికు – అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెల్పుకొంటున్నాను.
14, నీలకంఠ మెహతా వీధి
మద్రాస్-600017
20—11—1973
-కృష్ణ.

బ్రతుకు సంగతి నాకు తెలియదు! బాధ్యమాత్రం నామీద జరగాల్సిందే! మల్లన్నను కఠిన హృదయుడుగా మార్చిన భయంకర సంఘటన ఏమిటి?
ఇది రంగుల చిత్రం! తప్పక చూడండి!
రవీంద్ర ఆర్ట్ థియేటర్ డాక్టరుబాబు

1973 నవంబర్ 22 గురువారం	1973 నవంబర్ 23 శుక్రవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక మా॥ త్రయోదశి: రా॥ 10-46 చిత్త: మ॥ 12-06 వర్జ్యం: సా॥ 5-54 నుంచి 7-33 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక మా॥ చతుర్దశి: రా॥ 11-14 స్వాతి: మ॥ 12-57 వర్జ్యం: రా॥ 6-52 నుంచి 8-34 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఇండియా, రష్యా

వచ్చే సోమవారంనుంచి అయిదు రోజుల పాటు ఇండియాలో పర్యటనకు సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ అధినేత లియొనిడ్ బ్రెజ్నెవ్ రాబోతున్నారు. ఈ పర్యటనకు ఉభయ దేశాలు చాలా ప్రాధాన్య మిస్తున్నాయి. బ్రెజ్నెవ్ సుమారు 300 మందితో కూడిన పెద్ద బలగంతో రానుండడం, ఢిల్లీలో ఆయనకు చాలా పెద్ద యెత్తున స్వాగత సత్కారాలకు భారత ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తూవుండడం ఇందుకు నిదర్శనం.

1956 లో కృశ్చెవ్, బుల్గానిన్‌లకువలె బ్రెజ్నెవ్‌కుకూడా భారత ప్రజలు అపూర్వ స్వాగత మివ్వగల రనడంలో సందేహం అక్కరలేదు. ఉభయ దేశాల ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు విభిన్నమైన వైనప్పటికి, సోవియెట్ యూనియన్‌పట్ల మన దేశంలో గాఢమైన గౌరవాభిమానా లున్నాయి. కడచిన రెండు దశాబ్దాలుగా రెండు దేశాలమధ్య సన్నిహిత స్నేహ సంబంధాలు అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్నాయి. మన పారిశ్రామికాభివృద్ధికి రష్యానుంచి ఎంతో సహాయ సహకారాలు లభించాయి. మన రక్షణ వ్యవస్థకుకూడా దాని నుంచి భారీ సహాయం లభించింది.

ఇక అంతర్జాతీయ రాజకీయ రంగంలో రష్యా మన అలీన విధానాన్ని గౌరవించడమే కాక, అనేక సందర్భాలలో మనకు బాసటగా నిలిచింది. 1971 నాటి మైత్రి ఒప్పందాన్ని ఉభయ దేశాల రాజకీయ సన్నిహితత్వానికి పరాకాష్ఠగా పేర్కొనవచ్చు. ఇటీవల ఆహార రంగంలో మన దేశం విషమ స్థితిలో చిక్కుకొన్న సందర్భంలో రష్యా అయాచితంగా మనకు ఇరవై లక్షల టన్నుల మేరకు ఆహార ధాన్యాలను ఇవ్వజూపడం దానికి ఇండియాపట్ల గల ప్రత్యేకాభిమానానికి మరొక ఉదాహరణ.

బ్రెజ్నెవ్ పర్యటన సందర్భంలో ఉభయ దేశాల మధ్య ప్రస్తుతం వున్న స్నేహ సంబంధాలను మరింత పటిష్ఠం చేయడానికి చర్చలు జరగబోతున్నాయి. ఇప్పుడు మనం అయిదవ పంచవర్ష ప్రణాళికకు రూపురేఖలు దిద్దుకునే ఘట్టంలో వున్నాము. దానికి విదేశీ సహాయం గణనీయంగా కావలసి వస్తుంది. అందువల్ల ఈ ఘట్టంలో సోవియెట్ నాయకులతో జరగనున్న చర్చలు ఎంతో ఉపయోగకరం కాగలవు.

కడచిన రెండు దశాబ్దాలలో ఇండియా, రష్యాల మధ్య వాణిజ్యం కూడా చాలా త్వరితంగా, భారీ యెత్తున పెరిగింది. ప్రస్తుతం ఉభయ దేశాల మధ్య వాణిజ్యం 370 కోట్ల రూపాయలమేరకు జరుగుతున్నది. వచ్చే రెండేళ్ళలో దీన్ని 600 కోట్ల రూపాయలవరకు పెంచడానికి ఇప్పుడు సంప్రతింపులు జరుగుతున్నాయి. బ్రెజ్నెవ్ పర్యటన సందర్భంగా ఈ సంప్రతింపులు ఫలప్రదం కాగలవని ఆశించవచ్చు.

అనేక అంతర్జాతీయ సమస్యలతోపాటు, ముఖ్యంగా "ఆసియా భద్రతా వ్యవస్థ" ప్రతిపాదన కూడా బ్రెజ్నెవ్ పర్యటన సమయంలో చర్చకు రావచ్చునని అభిజ్ఞవర్గాలు ఊహిస్తున్నాయి. నాలుగేళ్ల క్రిందట బ్రెజ్నెవ్ ఈ ప్రతిపాదన చేసిన నాటి నుంచి దాని ప్రస్తావన తరచుగా రావడమే తప్ప, ఇదమిత్థంగా దాని స్వరూప స్వభావా లేవీ వెల్లడి కాలేదు. ఇది ఏ దేశానికి, లేదా, దేశాల కూటానికి వ్యతిరేకంగా ఉద్దేశించింది కాదని, కేవలం ఆసియా దేశాలు తమ భద్రతకోసం ఇట్టి వ్యవస్థను ఏర్పాటుచేసుకోవలసిన అవసరం కలదని రష్యన్ నాయకులు అంటున్నారు. చైనా కూడా ఇందులో చేరవచ్చునని వారు ఆహ్వానిస్తున్నప్పటికి, ఇది రష్యన్ ప్రతిపాదన కనుక, దాన్ని చైనా మరొక ఆలోచన లేకుండా తిరస్కరిస్తుంది. పైగా, ఇది తనను ఏకాకిని చేయడానికి ఉద్దేశించినదిగా అది పరిగణించినా ఆశ్చర్యంలేదు. చైనాతో తిరిగి సంబంధాలను నెలకొల్పుకొనడానికి మనం యత్నిస్తున్న సన్నివేశంలో ఇట్టి వ్యవస్థలలో మనం తలదూర్చడం సముచితం కాకపోవచ్చు. అది సైనికవ్యవస్థ అయితే, మరింతగా అభ్యంతరకరం కాగలదు.

విద్యుచ్ఛక్తి కొరత దీర్ఘకాలం కొనసాగే సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 20— నాల్గవ ప్రణాళిక కాలంలో విద్యుత్ రంగంలో అనేక స్వల్పకాల నిర్ణయాలు చేయడంవల్ల విద్యుచ్ఛక్తి కొరత దీర్ఘకాలం వుంటుందని ప్రణాళికా సంఘంలోని విద్యుచ్ఛక్తి నిపుణులు తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి కొరత అయిదవ ప్రణాళిక కాలం అంతా వుంటుందని. 1984 వరకు కొనసాగవచ్చునని చెప్పారు.

వచ్చే 16 సంవత్సరాలకు దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయం గురించి ఇందనం విధాన నిర్ణయ సంఘం తెలియజేసినట్టు ప్రణాళికా సంఘం సన్నిహిత వర్గాలు తెలియజేశాయి.

ఈ సంఘం తుది నివేదిక వచ్చే నెలలో సిద్ధమౌతుందని ఆ వర్గాలు తెలియజేశాయి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, సంపాదకం, పరిశోధన సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేకంగా దోర్డు ఏర్పాటుచేసే విషయం ఆ సంఘం పరిశీలనలో వుంది. ఈ ప్రతిపాదనను అయిదు సంవత్సరాలక్రితం ఉత్పత్తి వ్యవహారాల జాతీయమండలి చేసింది.

లోక్‌సభ సమావేశాల వేళలో ప్రస్తుతానికి ఎట్టి మార్పు ఉండబోదని నవంబర్ 19 వ తేదీన స్పీకర్ శ్రీ థిల్లాన్ ప్రకటించినట్టు న్యూఢిల్లీ వార్త.

పెట్రోలుకు బదులుగా మంచినీటితో నడిచే కారు

న్యూఢిల్లీ, నవంబర్ 20—వంపు నుంచి వచ్చేమంచినీటితో మోటారు కార్లను నడిపే విధానాన్ని ఇటలీకి చెందిన ఎన్‌రికో ఇగ్నెస్టి అనే ఆయన కనుగొన్నట్టు పూనాలోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పత్రిక "స్టేట్ ట్రాన్స్‌పోర్టు న్యూస్" వ్రాసింది.

పేటెంట్‌కోసం దరఖాస్తు చేసిన ఆయన తన కారుకు ఈ కొత్త పద్ధతిని విజయవంతంగా అమరించి పది కిలో మీటర్ల దూరం వరకు కారు నడిపినట్టు ఆ పత్రిక పేర్కొన్నది.

ఈ విధానంలో నీరు మూలపదార్థాలుగా విడిపోతుందట. అలా విడిపోగా వచ్చిన హైడ్రోజన్ వాయువు ఇందనంగా ఉపయోగపడుతుంది.

మోటారుకార్లలో ఇప్పుడువున్న అయిల్ ట్యాంకు స్థానంలో ఈ కొత్త పరికరాన్ని నెలకొల్పుతారు. ఈ సాధనం విలువ ఏడు వందలకు మించి వుండదు.

మతకల్లోల నివారణకు రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు

సంతృప్తికరంగా లేవని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 21—మతపరమైన ఘర్షణలు చెలరేగకుండా నిరోధించడానికి పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు కేంద్రానికి సంతృప్తికరంగాలేవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోక సభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఆమె జోక్యం చేసుకుంటూ ఈ విషయంచెప్పారు. ఇలాంటి ఘటనలను అదుపుచేయడంలో చర్యలను అమలుజరిపించడంలో కేంద్రానికి కొన్ని చిక్కులు కలవని. అలా జరిపించేటట్టయితే దానిని రాష్ట్రాల వ్యవహారాలలో జోక్యంగా భావించడం జరుగుతుందని శ్రీమతి గాంధి అన్నారు.

మతపరమైన ఘర్షణలను నివారించడంలో విఫలమైన సీనియర్ అధికారులపై క్రమశిక్షణ చర్యలు రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్నాయి. లేనిది చెప్పాలని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ హెచ్. ఎం. పటేల్ ప్రశ్నించగా, శ్రీమతి గాంధి పై సమాధానం చెప్పారు.

అట్టి ఘర్షణల నివారణకు కఠినమైన చర్యలు సకాలంలో తీసుకోవలసిందిగా కేంద్రం ఆదేశాలు యిచ్చిందని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ సమస్యపై అవసరమైతే ప్రతిపక్ష నాయకులతో చర్చించి, ఒక అవగాహనకు రావచ్చునని కూడా ఆమె సూచించారు.

శాంతిభద్రతలు కాపాడవలసిన జిల్లా అధికారులకు మతపరమైన కల్లోలాలను నిరోధించడానికి దాధ్యాలను చేయాలని జాతీయ సమైక్యతా మండలి సిఫారసుచేసిందని హోం శాఖ సహాయ మంత్రి శ్రీ మీర్దా చెప్పారు.

దాధ్యతలు విస్మరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర శాసనసభలో పట్టుబట్టేందుకు ప్రధాని సూచన ప్రతిపక్ష నాయకులను సహాయపడగలదని శ్రీ పటేల్ అన్నారు.

ఐ.ఎన్.ఎ. సిబ్బందికి పెన్షన్ పథకం వర్తింపు

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబడిన ఇండియన్ నేషనల్ ఆర్మీ(ఐ.ఎన్.ఎ) రాయల్ ఇండియన్ నావీ (నావికాదళం) సిబ్బందికి కూడా ఇతర స్వాతంత్ర్య సమర యోధులకుమాదిరే పెన్షన్ పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోక సభలో తెలిపారు.

అయితే ఈ పథకం క్రింద వీరిలో ఎంతమంది పెన్షన్ పొందుతున్నది తనకు తెలియదని ఆమె అన్నారు.

చక్కెర ధర

చక్కెర ధర వరల విషయంలో ప్రభుత్వం తన ద్వంద్వ పద్ధతినే కొనసాగిస్తున్నదని వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ షేర్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

వచ్చే ఏడాది కూడా న్యూస్ ప్రింట్ కొరత

న్యూఢిల్లి, నవంబరు 20—న్యూస్ ప్రింట్ పరిస్థితి ఇంకా చాలా ఆందోళనకరంగా వున్నదని. వచ్చే సంవత్సరం కూడా సప్లయి మెరుగుకాగల ఆశలేదని సమాచార శాఖ మంత్రి శ్రీ గుజ్రాల్ నేడు లోకసభలో ప్రకటించారు.

ఈ దుస్థితివల్ల ప్రభుత్వం చాలా ఆందోళనపడుతున్నదని. ఈసమస్యను పరిశీలించడానికి పత్రికా యజమానులసంఘం. న్యూస్ ప్రింట్ సలహా సంఘం సమావేశం కావాలని ప్రభుత్వం కోరినట్టు ఆయన తెలియజేశారు.

"సాధ్యమైనంతమేరకు న్యూస్‌ప్రింట్ సంపాదించడానికి ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తుంది" అని మంత్రి పేర్కొన్నారు.

శ్రీ జి. విశ్వనాథన్ తదితరులు తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ అలా అన్నారు.

ప్రధాని విందుకు శ్రీ కామరాజ్ హాజరు

న్యూఢిల్లి, నవంబర్ 21 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ మంత్రివర్గంలోని సీనియర్ సహచరులకు, కొందరు ప్రతిపక్ష నాయకులకు ఏర్పాటు చేసిన విందుకు పాత కాంగ్రెస్ నాయకులు శ్రీ కె. కామరాజ్ హాజరయారు.

విందులో ఇంకా శ్రీయుతులు ఉమాశంకర్ దీక్షిత్, చవాన్, కమలాపతిత్రిపాఠి, కె. రఘురామయ్య, శంకర్‌దయాళ్‌శర్మ, ఎస్. ఎస్. మిశ్రా, భూపేష్ గుప్తా, త్రిదిబ్ కుమార్ చౌధురి పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతో కాంగ్రెస్ పొత్తు నివారించడానికి చర్య

తమకు, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికల పొత్తు, కమ్యూనిస్టు పార్టీతో కాంగ్రెస్ పొత్తును నివారించగలదని పాత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అశోకమెహతా తమ పార్టీ వారికి వివరించారు.

టాటా, బిర్లా కంపెనీల ఆస్తులు

న్యూఢిల్లి, నవంబరు 20— భారీ పారిశ్రామిక సంస్థలలో టాటాలది అగ్రస్థానం. ఈ సంస్థకుగలమొత్తం ఆస్తులు 701 కోట్ల 83 లక్షల రూపాయలు.

రెండవ స్థానం బిర్లాలది. దీనికి ఇతర కంపెనీలతో సంబంధాలు ఎక్కువ. ఆస్తుల విలువ 496 కోట్ల 94 లక్షలు.

ఇది 1971వ సంవత్సరం నాటికి లభించిన సమాచారం ప్రకారం తెలిసిన లెక్కలు.

గుత్తాధిపత్యం, పరిశ్రమల నిరోధం చట్టం క్రింద టాటా సంస్థకు రిజిస్టర్ అయిన కంపెనీలు 25 వున్నాయి. బిర్లాలకు 45 వున్నాయి.

ఐదవ ప్రణాళిక

కేంద్ర మంత్రివర్గం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 20— ఐదవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాపై కేంద్రమంత్రివర్గం నేడు పరిశీలనను ప్రారంభించింది. ఈ పరిశీలన మూడు రోజులపాటు జరుగుతుంది. ఐదవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి 53350 కోట్లు.

ఐదవ పంచవర్ష ప్రణాళిక వ్యూహం గురించి ప్రణాళికమంత్రి శ్రీ డి. పి. ధార్ వివరించారు.

వనరులను గురించి ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ ఆర్. ఎన్. చక్రవర్తి వివరించారు.

ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 6,850 కోట్ల మేరకు వనరులను సమీకరించవలసి వుంటుంది.

ఒంగోలు సినీ థియేటర్ యజమాని ఇంటి దోపిడి

సాయుధ రిజర్వు పోలీసులచే

హైదరాబాద్, నవంబర్ 21— 20 మంది సాయుధ రిజర్వు పోలీసులు గత 16 వ తేదీ రాత్రి 7-30 గంటలకు ఒంగోలు పట్టణంలోని ఒక సినిమా థియేటర్ యజమాని కొల్లా జాలయ్య అనువాని ఇంటిని దోచుకొన్నట్టు నేడు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారంబట్టి తెలుస్తున్నది.

ఈ పోలీసులు కాకి నిక్కర్లు, తెల్ల బనీన్లు ధరించి, ఇంట్లో ప్రవేశించి రాష్ట్రవిధ్వంసక శక్తికి నష్టం కలిగించడమేకాక ఆ మార్గాన వెళ్ళేవారిపై చెయి చేసుకున్నారనివాడుగాలుపడ్డారనివార్తలో తెలుపబడినది.

ఉభయ కాంగ్రెస్‌ల విలీనీకరణకు నాంది

తమిళనాడు, పుదుచ్చేరిలలో పొత్తుపై శ్రీ ఎ. కె. గోపాలన్ వ్యాఖ్య

కోడికోడ్, నవంబర్ 21 — తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలలో ఉభయ కాంగ్రెస్ పార్టీల మధ్య జరిగిన అవగాహన జాతీయస్థాయిలో ఆ రెండు పార్టీలు విలీనం కావడానికి నాంది అని సి. పి. ఎం. నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ అన్నారు.

ఈ రెండు పార్టీలకు సిద్ధాంత విభేదాలు లేవని. అధికార పంపిణీలో ఏర్పడిన విభేదాలేనని రుజువైందని ఆయన అన్నారు.

ఈ అవగాహన ఉత్తరప్రదేశ్‌లో కూడా వర్తింపవచ్చని ఆయన అన్నారు

సి. పి. ఐ. కాంగ్రెసు త్రోసిరాజనే పక్షంలో ఉభయ కమ్యూనిస్టుపార్టీలు కలిసి పనిచేయడానికి ఇబ్బంది వుండదని కూడా ఆయన అన్నారు.

సైన్స్‌లో ఆంధ్రప్రదేశ్ బాలబాలికల ప్రతిభ

న్యూఢిల్లీ, నవంబర్ 21— రక్తం పరీక్షణ పరికరాలను అక్కడికక్కడ చేసి, ఫలితాలు చూపగల ఒక సాధనాన్ని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక బాలిక తయారు చేసింది.

హైదరాబాద్ నాంపల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థిని తయారు చేసిన ఈ సాధనాన్ని ఇక్కడ నిన్న ముగిసిన రెండవ జాతీయ విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో ప్రదర్శించారు. దీనితోపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 14 మంది విద్యార్థులు. అయిదుగురు టీచర్లు కలిసి తయారుచేసిన 13 శాస్త్రీయ పరికరాలను ప్రదర్శించారు.

వాల్టేరు సెంట్ జోసెఫ్ బాలికల హైస్కూల్ విద్యార్థిని పట్టణం సమీప సహాయంతో బొంబాయిలో వాతావరణ కాలుష్యం గురించి వివరించారు. ఈ బాలిక అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శన తిలకించిన ప్రేక్షకులు ప్రశంసించారు. సెంట్ జోసెఫ్ స్కూలు వారు ప్రదర్శనలో పిల్లల రైలు బండి కూడా ఏర్పాటు చేశారు. ఈ బండి తొమ్మిది లక్షలమంది ప్రేక్షకులను ఆకర్షించింది.

ఈ ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ప్రదర్శించిన మరికొన్ని విశేషాలు:

అనంతపురం సాయిబాబా నేషనల్ హైస్కూలు విద్యార్థులు ముగురు, ఒక టీచర్ తయారుచేసిన మినీరేడియో ట్రాన్స్‌మిటర్, దూరంనుంచి కంట్రోల్‌చేసే కారు, సీటీ గడియారం (వాటర్‌క్లాక్), విజయవాడ కొత్తపేట ఎస్. కె. పి. పి. వి. హైస్కూల్ విద్యార్థి తయారుచేసిన ఎలెక్ట్రో మాగ్నెటిక్ టాయ్. చిత్తూరుకు చెందిన విద్యార్థులు తయారుచేసిన వస్తువులు.

నెహ్రూ జయంతి సందర్భంగా ఏర్పాటు చేయబడిన ఈ ప్రదర్శనలో అయిదు వందల వస్తువులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనాన్ని రాష్ట్రపతి శ్రీ గిరి ప్రారంభించారు.

17 సంవత్సరాలకు మించని వయసుగల ఈ బాలబాలికల నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, వారిని మొగ్గ తొడుగుతున్న యువ శాస్త్రవేత్తలుగా వర్ణించారు.

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం సేకరణ

మద్రాసు, నవంబరు 21— అక్టోబర్‌తో ముగిసిన వంట కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం సేకరణ లక్ష్యంకంటె 25 వేల టన్నులు మాత్రమే తక్కువని ఆహార కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వ్యవసాయ ధరల కమిషన్ 3.50 లక్షల టన్నులు నిర్ణయింపగా, 3.25 లక్షల టన్నులు బియ్యం సేకరణ జరిగింది.

ప్రస్తుత వంటకాలానికి ఆరు లక్షలు సేకరించాలని లక్ష్యం నిర్ణయించారు. ఇంతవరకు అయిదువేల టన్నులు సేకరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో తీవ్ర విభేదాలు

గుత్త పారిశ్రామిక సంస్థలపట్ల ప్రస్తుత విధానాన్ని సరళంచేసే సమస్యపై

న్యూఢిల్లీ, నవంబరు 20— పరిశ్రమలు ఉత్పత్తిని ఇరోధికంగా సాధించడానికిగాను గుత్త పారిశ్రామిక సంస్థలపట్ల ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని సరళం చేయాలా అక్కరలేదా అన్న సమస్యపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టి కార్యవర్గం సమావేశంలో నేడు తీవ్రమైన అభిప్రాయభేదాలు వ్యక్తమైనాయి.

ఈ సమస్యపై హోంమంత్రి శ్రీ ఉమాశంకర దీక్షిత్, పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఒక వైపున, శ్రీ కె.పి. ఉన్నికృష్ణన్ నాయకత్వాన యంగ్‌టర్క్స్ మధ్య తీవ్రమైన వాగ్వాదం జరిగింది.

గుత్తాధిపత్య దోరణులను అణచివేసే కృషిలో నిత్యావసర వస్తువుల ధరల ఉత్పత్తిలో కొరత వాటిల్లడానికి కూడా శ్రీ దీక్షిత్ సమ్మతించగా గుత్త సంస్థలు నిత్యావసర వస్తువులుకాని సరకులను ఉత్పత్తి చేయడం, అక్రమలాభార్జనపట్ల ఆసక్తి చూపుతున్నవని శ్రీ ఉన్ని కృష్ణన్ ఆరోపించారు.

పార్టీ ప్రకటించిన పారిశ్రామిక విధానానికి వెనుతిరగరాదని హెచ్చరించారు.

మొత్తం మీద "గుత్త సంస్థల పెరుగుదల, వాటిని అదుపుచేయడానికి సమర్థమైన చర్యలు" అన్న అంశంపై చర్చ పూర్తి కాలేదు.

ఈ చర్చ జరుగుతున్నపుడు ప్రధాన మంత్రి గంటకుపైగా వున్నారు. గుత్తసంస్థలను అణచివేయాలన్న సమస్యపై ఎటువంటి విరుద్ధమైన వాదన లేకపోయినా ఉత్పత్తికి దెబ్బతగలని విధంగా వాటిని అదుపులోకి తీసికొనిరాగల చర్యలను సభ్యుడు సూచించాలని ప్రధాని అన్నారు.

రాష్ట్ర నాయకత్వం సమస్య

హైదరాబాద్, నవంబర్ 20— మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఢిల్లీ వెళ్ళడానికి ముందు నిన్న రాత్రి తమ అనుచరులతో సంప్రతింపులు జరిపారు.

ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితిని వెంటనే రద్దుచేయాలని, రాష్ట్ర నాయకత్వం సమస్య పరిశీలనకు ముందు ఈ నిర్ణయం జరగాలని శ్రీ పి. వి. నరసింహారావు అనుయాయులు అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది.

ఆసంతృప్తి చెందినవారు కొత్త మంత్రివర్గం ఏర్పడిన తరువాత కూడా ఈ సమితి పేరుకింద పనిచేసే అవకాశం వుందనే భయసందేహాలను వారు వ్యక్తపరిచారు.

శ్రీ పి. వి. నరసింహారావు పార్టి నాయకుడుగా కొనసాగాలనే దృఢాభిప్రాయాన్ని ఆయన అనుచరులు వ్యక్తపరచినట్టు తెలుస్తున్నది.

ఒకవేళ శ్రీ పి.వి. నరసింహారావు పదవినుంచి నిష్క్రమించవలసివస్తే, కొత్త నాయకుని నిర్ణయం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి విడిచిపెట్టాలనే అభిప్రాయాన్ని శ్రీ పి. వి. అనుచరులు వ్యక్తపరిచినట్టు తెలుస్తున్నది.

కేరళ ఆహారమంత్రి శ్రీ పాల్ పి. మణి రానున్న మాసాలలో అరుబొమ్మల బియ్యం రేషన్‌ను అమలుపరచడం గురించిన వివాదాన్ని ప్రకటించినట్టు కొట్టాయం వార్త.

రాష్ట్ర నాయకత్వం సమస్య

హైదరాబాద్, నవంబర్ 20— మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఢిల్లీ వెళ్ళడానికి ముందు నిన్న రాత్రి తమ అనుచరులతో సంప్రతింపులు జరిపారు.

ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితిని వెంటనే రద్దుచేయాలని, రాష్ట్ర నాయకత్వం సమస్య పరిశీలనకు ముందు ఈ నిర్ణయం జరగాలని శ్రీ పి. వి. నరసింహారావు అనుయాయులు అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది.

ఆసంతృప్తి చెందినవారు కొత్త మంత్రివర్గం ఏర్పడిన తరువాత కూడా ఈ సమితి పేరుకింద పనిచేసే అవకాశం వుందనే భయసందేహాలను వారు వ్యక్తపరిచారు.

శ్రీ పి. వి. నరసింహారావు పార్టి నాయకుడుగా కొనసాగాలనే దృఢాభిప్రాయాన్ని ఆయన అనుచరులు వ్యక్తపరచినట్టు తెలుస్తున్నది.

ఒకవేళ శ్రీ పి.వి. నరసింహారావు పదవినుంచి నిష్క్రమించవలసివస్తే, కొత్త నాయకుని నిర్ణయం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకి విడిచిపెట్టాలనే అభిప్రాయాన్ని శ్రీ పి. వి. అనుచరులు వ్యక్తపరిచినట్టు తెలుస్తున్నది.

సంగ్రహ వార్తలు

మారుతి చిన్నకార్ల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, నవంబరు 20— ఈ సంవత్సరం మార్చి 31 వ తేదీనాటికి మారుతి చిన్నకార్ల ఫ్యాక్టరికి డీలర్‌షిప్ డిపాజిట్స్ క్రింద కోటి 64 లక్షలు వున్నట్టు కంపెనీ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దేవధర దారువా నేడు లోకసభలో ప్రకటించారు.

అదే రోజు నాటికి 16 కోట్ల 51 లక్షల 70 వేల రూపాయల సెక్యూర్డ్ బుణాలు, 6 లక్షల 39 వేల 500 రూపాయల హామీలేని బుణాలు వున్నాయని అన్నారు.

వేతన సంఘం సిఫారసులు

మూడవ వేతన సంఘం చేసిన ప్రముఖమైన సిఫారసులపై ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది. ఈ నిర్ణయాలను అమలుపర్చడానికి సంబంధించిన వివరాలను రూపొందిస్తున్నట్టు నేడు లోకసభలో రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ బురేషి లిఖిత పూర్వక సమాధానంలో తెలియజేశారు.

రాష్ట్రాలకు కేంద్ర సహాయంలో కోత

వర్షమాన సంవత్సరానికి అన్ని రాష్ట్రాలకు కేంద్రం చేసే సహాయంలో 11 కోట్ల 69 లక్షల రూపాయలు తగ్గించారు.

కేంద్ర ప్రభుత్వం హేడుపుకోసం గైకొన్న చర్యలలోని భాగంగా తగ్గించడం జరిగిందని ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు రాజ్యసభలో శ్రీ డి. పి. యాదవ్ ప్రశ్నకు బదులుగా చెప్పారు.

పెట్రోలు డీలర్లకు కమిషన్

పర్చంపేజి ప్రాతిపదికపై తమకు కమిషన్ వెంటనే ఇవ్వకపోతే పెట్రోలు కొనుగోలు చేయడం ఆపివేయగలమని పెట్రోలియం కంపెనీలకు నోటీసులు జారీచేయవలసిందిగా దేశంలోని పెట్రోలియం వ్యాపారస్థుల సంఘాలకు అఖిలభారత సమాఖ్య నేడు విజ్ఞప్తి చేసింది.

నిర్ణీత వ్యవధిలో హరిజనుల అభివృద్ధికి కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబరు 20—దేశంలోని హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతుల సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణీత వ్యవధిలో లక్ష్యాలను సాధించే కార్యక్రమాన్ని రూపొందింపగలదని కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర దీక్షిత్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశంలో కార్యక్రమం రూపొందుతుందని అంచనా.

షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషనర్ సమర్పించిన ఒకేదికపై నేటికి రెండవ రోజు కూడా చర్చ పూర్తికాలేదు. నేటి చర్చలో జోక్యం చేసుకొంటూ ఆయన అలా అన్నారు.

హరిజనులు, ఇతర బలహీనవర్గాల పరిస్థితులను మెరుగుపర్చడంలో ఇంతవరకు సుందంగా కృషి జరిగినందుకు సభ్యులు వ్యక్తంచేసిన ఆందోళనలో ఆయన పాలు పంచుకొన్నారు.

సత్వరాభివృద్ధి సాధించడంలో నిర్ణీత వ్యవధిలో లక్ష్యాలు సాధించే కార్యక్రమం అవసరమని శ్రీ దీక్షిత్ అన్నారు.

ఇండియా, ఫ్రాన్సుల మధ్య హాకీ టెస్టు పోటీలు

డిసెంబర్ 4 వ తేదీన హైదరాబాద్‌లో

హైదరాబాద్, నవంబర్ 21— వరల్డ్ చాంపియన్స్‌లో ఆడిన భారత హాకీజట్టు xi డిసెంబర్ నాల్గవతేదీన హైదరాబాద్‌లో ఫ్రాన్సు జట్టుపై మొదటి టెస్టుపోటీలో పాల్గొంటుంది. మొత్తం అయిదు టెస్టు పోటీలలో ఇది మొదటిది.

తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల ధర్నా

హైదరాబాద్, నవంబర్ 21— తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘానికి చెందిన వివిధ యూనిట్ల ప్రతినిధులు తమ కోర్కెల సాధ్యానికై నేడు సచివాలయం ఎదుట ధర్నా జరిపారు.

ఒక రోజు కొనసాగిన ఈధర్నా కార్యక్రమంలో పంచాయతీరాజ్ డైరెక్టరేట్ తదితరశాఖల యూనిట్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇజ్రాయెల్, ఈజిప్టుల చర్చలలో ప్రతిష్టంభన

సైనికదళాల ఉపసంహరణ అంశంపై

కయిరో, నవంబరు 20— సైనికదళాల ఉపసంహరణసమస్యపై ఇజ్రాయెల్, ఈజిప్టులు నేడు అవగాహనకు రాలేకపోవడంతో యుద్ధవిరమణ ఒప్పందంపై అమలుపర్చడంలో ప్రతిష్టంభన ఏర్పడింది.

యుద్ధ విరమణ పంచలో ఇంకా పరిష్కారం కావలసిన అంశాలలో సైనికదళాల ఉపసంహరణకు సంబంధించిన అంశంమాత్రం మిగిలివుంది.

ఇజ్రాయెల్‌కు చెందిన మేజర్ జనరల్ అహరాన్ యారివ్, ఈజిప్టుకు చెందిన మేజర్ జనరల్ గామసీ ఒస్మ్ ఈజిప్టులోని 101 వ నెంబరు అవుట్ పోస్టువద్ద కలుసుకొని ఈ సమస్యపై చర్చలు జరిపినా అవగాహనకు రాలేకపోయారు.

చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినా సూయెజ్ కాలువ వద్ద మూడు సంయుక్త బృందాలను ఏర్పాటు చేయడానికి ఉభయపక్షాలు నేడు అంగీకరించాయి.

ఆంధ్ర ఎం. పి. లతో శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలు

రాష్ట్ర నాయకత్వంపై

న్యూఢిల్లీ, నవంబరు 20— రాష







హెక్సామార్ క్రిమిసంహారక మందుల వలన ఈ ఇంద్రజాలం సాధ్యం అవుతుంది

హెక్సావిన్ 5%	మరియు 10%	డస్ట్
హెక్సావిన్ 50%	వెట్టబుల్ పౌడర్	
హెక్సావిన్ 85%	స్పెయబుల్ పౌడర్	
హెక్సావిన్ 40%	యల్.వి.సి.	
థోరెట్ 10%	గ్రాన్యూల్స్	
సుర్ కిల్ గ్రాన్యూల్స్		
హెక్సాసల్ఫాన్ 4%	డస్ట్	
హెక్సాసల్ఫాన్ 35%	ఇ.సి.	
హెక్సాసల్ఫాన్ కాటన్ స్ప్రే		
హెక్సాటాక్స్ 15%	డస్ట్	
హెక్సాటాక్స్ ఇ.సి.		
హెక్సాటాక్స్ సూపర్ 65%	ఇ.సి.	

హెక్సావిన్ (కార్బరిల్)
హెక్సాటాక్స్ (టాక్సాఫెన్ + డి.డి.టి.)
హెక్సాసల్ఫాన్ (ఎండోసల్ఫాన్)

తయారుచేయువారు:
భారత్ పర్యురైజింగ్ మిల్స్ ప్రయివేట్ లిమిటెడ్
హెక్సాహౌస్, 1074 బి.హెచ్. రోడ్, మద్రాసు-19
హెడ్ ఆఫీస్: హెక్సామార్ హౌస్, సయాని రోడ్, బొంబాయి-25
సేల్సు డిపో: హెక్సామార్ హౌస్, ట్రంక్ రోడ్, గుంటూరు-4

SUBHODAYA

"మంచి కాఫీ పొడితో చేసిన కాఫీలా ఎంతో రుచి"

(ధర కూడా అంత సరసమే)

నెల రోజుల నుంచీ మేము బ్రూ త్రాగుతున్నామంటే మా వారు నమ్మరు. అయితే ఆయనగారిని నిజంగా ఆశ్చర్య పరచింది దాని సరసమైన ధర.

మామూలు కాఫీ కంటే కప్పుకి కప్పు బ్రూ ధర ఎక్కువేమీ కాదు

తరతరాలుగా మేము మామూలు కాఫీ పొడినే వాడుతున్నాము.
మేము త్రాగే ఇన్‌స్టెంట్ కాఫీ బ్రూ మాత్రమే.
ఎందుకంటే బ్రూ రుచి మంచి కాఫీ రుచి. బ్రూ స్ట్రాంగ్ అయినది, చిక్కనయినది, కమ్మని రుచి గలది.
త్వరగా ఒక కప్పు కాఫీ కావాలనుకున్నప్పుడు బ్రూ ఎంతో సౌకర్యం అయినది. చల్లని డికాక్షన్‌ని తిరిగి వేడి చెయ్యనక్కర్లేదు. వృధా అనటే లేదు.
అది ఎంతో పొదుపైనది. సుమారు రు. 3/25 పైసలకి 30 కప్పులపైన స్ట్రాంగ్ కాఫీ వస్తుంది.
ఇన్‌స్టెంట్ కాఫీలలో సాటిలేనిది బ్రూ.

బ్రూ రుచి మంచి కాఫీ రుచి

రేపు విడుదల

ఈదిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	–	విజయా టాకీస్
,,	–	నవరంగ్ (A.C.)
గుంటూరు	–	విజయా టాకీస్
,,	–	లక్ష్మీపిక్చర్‌ప్యాలెస్
విశాఖపట్టణం	–	అలంకార్ టాకీస్
,,	–	రాజేశ్వరి కళామందిర్
నెల్లూరు	–	రంగమహల్
,,	–	శేష్‌మహల్
రాజమండ్రి	–	వీరభద్ర పిక్చరుప్యాలెస్
,,	–	అప్సర టాకీస్
కాకినాడ	–	క్రౌన్ టాకీస్
,,	–	థియేటర్ స్వప్న
తెనాలి	–	వీనస్ పిక్చర్‌ప్యాలెస్
ఏలూరు	–	విశ్వశాంతి థియేటర్
అనకాపల్లి	–	ప్రమీల మహల్
విజయనగరం	–	లక్ష్మీసరస్వతి టాకీస్
మచిలీపట్టణం	–	వెంకటేశ్వర టాకీస్
భీమవరం	–	స్వామీజీ టాకీస్
గుడివాడ	–	భాస్కర్ టాకీస్
చీరాల	–	భవాని థియేటర్
ఒంగోలు	–	రామకృష్ణ డీలక్స్ థియేటర్
తాడేపల్లిగూడెం	–	రేలంగి చిత్రమందిర్
తణుకు	–	వెంకటరామయ్య టాకీస్
అమలాపురం	–	వెంకటేశ్వర టాకీస్
శ్రీకాకుళం	–	సీతారామా టాకీస్
బొబ్బిలి	–	కృష్ణా టాకీస్
★ ★ ★ ★		
తిరుపతి	–	వెంకటేశ్వర టాకీస్
కర్నూలు	–	నవరంగ్
అనంతపురం	–	నీలం థియేటర్
కడప	–	రహంతియా
★ ★ ★ ★		
హైదరాబాద్	–	బసంత్ టాకీస్
,,	–	శ్యామ్ సినిమా
,,	–	అప్సర టాకీస్
సికింద్రాబాద్	–	థియేటర్ అంజలి
ఖమ్మం	–	ప్రభాత్ టాకీస్
కరీంనగర్	–	భారత్ టాకీస్
త్వరలో		
బళ్ళారి	–	మోతి థియేటర్
వరంగల్	–	కాకతీయ పిక్చరు ప్యాలెస్
నిజామాబాద్	–	అశోక్ టాకీస్



శ్రీతుమా ప్రొడక్షన్స్
మరపురాని మనిషి
దర్శకత్వం: తాతినేని రామారావు నిర్మాత: ఎన్.ఎన్.భట్
అనుపూరక పిరియంతో

హిందుస్థాన్...

ప్రైవేట్ ఎంటర్ ప్రైసర్స్ నుండి గవర్నమెంటు వరకు హిందుస్థాన్ కొరకై ఆర్డర్స్ వస్తున్నాయనుటలో, ఈ రోజు ప్రతి బాటపైనను హిందుస్థాన్ ట్రక్‌లను చూచుటలోను ఆశ్చర్యమేమియాలేదు. ఆర్థిక శ్రేష్ఠతలతో, ఆధునిక సౌకర్యములతో హిందుస్థాన్ బస్, ట్రక్ చేసిస్‌లు నమ్మదగినవిగా తయారు చేయబడ్డవి.

ఈ క్రొత్త మార్పులను మీరే గమనించుడు:

నవీన యుగములో అతి ముఖ్యమైన మార్పులతో ఒక మంచి ట్రక్



ఇతర గుణములు:
- పవర్‌ఫుల్, ఎకనమికల్ 5408 సి.సి. డీజల్ ఇంజన్ డవలప్ 112 బిహెచ్‌పి (ఎస్ఎఇ).
- వివిధ చక్రముల బేస్‌లలో లభించును. 3.04 మీ నుంచి 5.48 మీ.
- పరిపూర్ణమైన ఫార్వర్డ్ కంట్రోల్.
- పూర్తి రేంజ్ (1 నుంచి 7½ టన్నులు).
- పెట్రోలు మరియు డీజల్ నమూనాలు.
- ట్రక్ మరియు బస్సు చేసిస్‌లు.
- దేశమంతటా సర్వీస్ మరియు సేల్స్ సౌకర్యములు కలవు.

ఆపద్బంధువునకు హిందుస్థాన్ సర్వభాగములు విధేయములుగా సహకరించుచున్నవి.

HM హిందుస్థాన్ మోటార్స్ లిమిటెడ్, కలకత్తా-1

CC-HM-4/71 TEL



వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

అందజేసినవారికి బహుమతి

15-11-73వ తేదీ రాత్రి ఫుదూడు 9-30 గంటలకు హైద్రాబాదు నుంచి బయలుదేరే హైద్రాబాదు-హౌరా ఎక్స్‌ప్రెస్‌లో నేను ప్రయాణం చేయుచూ, ఖమ్మం స్టేషనుకు చేరినప్పుడు నిద్ర మెలకువ వచ్చి చూడగా నా తాలూకు వుడెన్ సూటుకేసు కనిపించ లేదు. అందులో నా తాలూకు బట్టలు, శ్రీ మోహినీ ఫిలిమ్స్, పరియు శ్రీ టి. లక్ష్మణరావు & జి. వెంకట్రావు వారదులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన రికార్డు కాగితములు, పుస్తకములున్నవున్నవి. వీటిని మా దిగువ అడ్రసుకు అందజేసినవారికి తగిన మంచి బహుమతి ఇవ్వబడును.

ఇట్లు,
కొడుపునూరు లక్ష్మణరావు,
శ్రీ మోహినీ ఫిలిమ్సు &
శ్రీ మోహినీ సోపు వర్క్సు,
మైలవరం హోలు రోడు, విజయవాడ-1.
విజయవాడ ఫోను నెం. 76741.
నిడింద్రాదాదు ఫోను నెం. 75708.

ప్రకటన

మా కర్లయింటు గుడివాడ కాపురస్తులు నరెళ్ళ వెంకట రత్నంగారి భార్య నాగ రత్నమ్మగారు మాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం అందరకు తెలిదుచేయునది :—

మా కర్లయింటువద్ద పుంటూ వుండిన మా కర్లయింటు భర్తగారి మేనల్లుడు శ్రీ లకు మారపు వీరభద్రరావు ఆమె భూములకు రిమిషన్ నిమిత్తము అని చెప్పి రెండు (రావుసైజు) తెల్ల కాగితములపై వేలు ముద్రలు 1970 సంవత్సరం ఫిబ్రవరి ప్రాంతములో వెయించుకొని వున్నాడు. అతని ప్రవర్తన అనుమానాస్పదమైనందున 1973 సంవత్సరములో తగాదా వర్సుగా తాను రిమిషన్ పిటిషను పెట్టలేదని, ఆ కాగితములు పోయినవని మా కర్లయింటు ఆ నిని గురించి (సదరు కాగితముల సహాయముతో) లోగడ గాని, ఇకముందుగాని ఎట్టి అన్యాక్రాంతములు చేసిన సివిల్, క్రిమినల్ చర్యలకు బద్ధుడనని ది. 27-5-73 లేదీన చే ఉత్తరము ఇచ్చి వున్నాడు. అందుచే సదరు కాగితములు అరాముగా ఎవరు ఎట్టి సృష్టింపు చేసినను అవి మా కర్లయింటును బంధించవని ఇందుమూలముగా చేయడమయినది. మా కర్లయింటు తన ఆస్తి గురించి గాని ఇతరపైనవిగాని ఎవ్వరిపేర ఎట్టి కాగితములు ఎన్నడూ వ్రాసి ఇచ్చి వుండలేదు.

గుడివాడ 10-11-73 } జి. ఎస్. ఆర్. అంజనేయులు అడ్వకేటు.

విజయయాత్ర సాగిస్తున్న 49

విజయవాడ	: వినోదా పిక్చర్స్ ప్యాలెస్
గుంటూరు	: విజయ టాకీస్
రాజమండ్రి	: వీరభద్ర పిక్చర్స్ ప్యాలెస్
నెల్లూరు	: రంగమహల్
పెడన	: జ్యోతి థియేటర్
తెనాలి	: వీనస్ పిక్చర్స్ ప్యాలెస్
కాకినాడ	: క్రౌన్ టాకీస్
విజయనగరం	: లక్ష్మీ సరస్వతి టాకీస్
శ్రీకాకుళం	: సీతారామ టాకీస్
మచిలీపట్నం	: వెంకటేశ్వర టాకీస్
భీమవరం	: స్వామీజీ టాకీస్
తణుకు	: వెంకటరామయ్య టాకీస్
అమలాపురం	: వెంకటేశ్వర టాకీస్
పాలకొల్లు	: రత్నం టాకీస్
ఖమ్మం	: సుందర్ టాకీస్
తిరుపతి	: వెంకటేశ్వర టాకీస్
కడప	: రమామణి పిక్చర్స్ ప్యాలెస్
బళ్ళారి	: మోతి థియేటర్
హైదరాబాద్	: సుదర్శన్ టాకీస్
సికింద్రాబాద్	: అంజలి థియేటర్
వరంగల్	: కాకతీయ పిక్చర్స్ ప్యాలెస్



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao